# మినీకథలు

డియర్ మాలతిగారూ,

బహుశా ఈ లెటర్ ఎవరు వ్రాసేదీ మీకు తెలియకపోవచ్చును. వ్యక్తిగతంగా నేను మీకు తెలియకపోయినా- మీరు. మీ గురించి పూర్తిగా తెలుసు. నా గురించి తెలిస్తే ఇలా ఎందుకు వ్రాస్తున్నట్లు అని మీరు అనుకోవచ్చును. మీ మంచితనమే నాతో ఈ రకంగా వ్రాయిస్తున్నది.

నన్ను నేను మీకు పరిచయం చేసుకుంటున్నాను. మా అక్కయ్యవాళ్ళు ఉద్యోగ రీత్యా మీ వూరు వచ్చి మీ ఎదురింటి పోర్షన్‌లో దిగినప్పుడు మా అక్కయ్యా వాళ్ళతో నేను ఆ వూరు వచ్చాను. నాకు ఫ్రెండ్స్ పిచ్చి ఎక్కువ. క్రొత్తవాళ్ళని కూడా మొహమాటం లేకుండా బాగా పరిచయం చేసుకుంటాను. వయసుతో సంబంధం చూడను. నేను అక్కడవున్న పదిరోజులలోను మిమ్మల్ని పరిచయం చేసుకుందామని ప్రయత్నించాను. పొగడటం కాదుకాని మీరు చాలా అందంగా వుంటారు. నేను రెండు మూడు సార్లు మీరు కనిపించినపుడు మాట్లాడటానికి ప్రయత్నించాను. పలకరించినా మిమ్మల్ని కానట్లుగా లోపలికి వెళ్ళిపోయేవారు. మా యింటికి వచ్చే పక్క ఇళ్ళవాళ్ళని మీ గురించి అడిగితే మా అక్కయ్య నన్ను కేకలేసేది. ఆవిడ ఎవరో. నీతో మాట్లాడకపోతే నీకు బాధేమిటి అనేది. ఆ మాట సరిపెట్టుకుని ఉండలేక వచ్చిన వాళ్ళని అడిగేదానిని. వాళ్ళు చెప్పిందేమిటంటే మీరు డిగ్రీవరకుచదివారని, మీతల్లి దండ్రులు చాలా పేదవాళ్ళని. మీ అందం చూసి బాగా ఉన్న వాళ్ళబ్బాయి మిమ్మల్ని కోరి వివాహం చేసుకున్నారని, ఇప్పుడు నదమంత్రపు సిరి వచ్చినందువలన మీకు. మీ పేద తల్లిదండ్రులు రావటం ఇష్టం ఉండదని, వచ్చిన వాళ్ళని గుమ్మంలో నుంచి పంపించేస్తారని. మీ అత్తగారు చెప్పినట్లుగా వాళ్ళు చెప్పారు. వాళ్ళు చెప్పిన మాటలు విన్న తరువాత మీరంటే అదోక రకమయిన భావం ఏర్పడింది మీ ప్రవర్తనవలన కూడా మీకు చాలా గర్వమని నాకు తోచింది. మా అక్కయ్యతో ఇలా అని చెపితే. "చెప్పుడు మాటలు ఎప్పుడూ నమ్మకూడదు. అయినా ఎవరెలా పోతే నీకెందుకు? ప్రతీది నీకే కావాలి"-అని కేకలేసింది. ఆ వూరు నుంచి వచ్చేసిన తరువాత కూడా నేను చాలా బాధపడేదానిని. ఎందుకో తెలీదు. మీ అందం వెనకాల ఇంత గర్వము, డబ్బును చూసి కన్న తల్లిదండ్రులను వదిలేసుకునేవాళ్ళు కూడా వుంటారా అనిపించేది.



## మంచితనం

హేమా గాయత్రి

ఈమధ్యనే అక్కయ్య దగ్గర నుంచి లెటర్ వచ్చింది. ఇన్ని రోజుల నుంచి వచ్చిన లెటర్స్‌లాకాక ఎంతో బరువుగాను, భారంగాను ఉన్నది. చివరి వరకు కూడా ఆ లెటర్‌లో మీ గురించే. మీ శ్రీవారు, మీ అత్తగారు లేనిరోజున అనుకోకుండా మీ పరిచయం జరిగిందట. మీ గురించి అక్కయ్య వ్రాసింది చదువుతుంటే కళ్ళ నీళ్ళ పర్యంతం అయినది. మీ అత్తగారు మీమీద చెడ్డగా ప్రచారం చేస్తున్నది. మిమ్మల్ని ఎవరితో మాట్లాడనివ్వరటకదా. పెద్ద ఉద్యోగం చేస్తూ అంత ఆస్తి ఉండి కూడ పెళ్ళినాడు ఇస్తానన్న వెండిచెంబు వెండి కంచం కొనిపెట్టలేదని మీ అమ్మ, నాన్నలను రానివ్వటం లేదని తెలిసి చాలా బాధ అనిపించింది. మీ నాన్నగారు తన ఆశలన్నీ మీ అన్నయ్య మీదే పెట్టుకుని ఆయనకు వచ్చిన కట్నంతో కొనిపెడదామనుకున్నారు. ఆ కొడుకే తనకు కాకుండా పోయినప్పుడు. ఇంకెక్కడి నుంచి తెచ్చి కొనిపెడతారు. ఇస్తానన్నవి ఇవ్వకుండా లోటుచేసినందుకే ఆయన ఇంత బాధపడుతూ ఉంటే, చెట్టంత కొడుకు చచ్చిపోతే. ఆశలన్నీ అతని మీదే పెట్టుకుని బ్రతుకుతున్న ఆ తల్లిదండ్రులు ఏమి కావాలి? మీ నాన్నగారు వాళ్ళు వచ్చినప్పుడు మీ పిల్లలు వారికి చేరిక ఎక్కడ అవుతారోనని వాళ్ళని దగ్గరకు కూడా చేరనివ్వరట కదా? పిల్లల కేమిటి. పెద్దవాళ్ళకేమిటి సహజంగా వాళ్ళలో ప్రేమ వుంటాలికాని. రమ్మన్నప్పుడు వచ్చి పొమ్మన్నప్పుడు పోరు కదా? అది ఇంకా వాళ్ళు గ్రహించలేక పోతున్నారు? మీ తలిదండ్రులను మీ

అత్తగారు. మీ వారు ఎంత అవమానించినా వాళ్ళు కన్నకూతురిని వదులుకోలేకపోతున్నారు. మీరు అక్కతో "ఇంత ఆస్తి వుండి నాకు సంతోష మేముందండి? తల్లిదండ్రులతో మనస్ఫూర్తిగా మాట్లాడుకోనివ్వరు. వాళ్ళకు ఒక్కపూట కూడా తిండి పెట్టుకోలేని దానిని.... నాకు ఒక్కొక్కసారి చచ్చిపోవాలని వుంటుంది. కాని పిల్లల్ని అనాధలను చేసి చచ్చిపోలేకపోతున్నాను. నా సుఖం కంటే నా పిల్లల భవిష్యత్తే నాకు ముఖ్యం" అన్నారట. చచ్చిపోయి సాధించేది ఏముందండి—బ్రతికే సాధించాలిగాని. దేశంలో ఎంతోమంది అత్తగార్ల, భర్తల బాధలు భరించలేక చచ్చిపోతున్నారని వింటున్నాము. భార్య చచ్చిపోయిన వెంటనే ఆమె భర్త తన సుఖం కోసం వెంటనే రెండో పెళ్ళికి రెడీ అవుతున్నాడు. కాని జీవితాంతము ఏడ్చేది తన పిల్లలే అని గ్రహించరు. చివరిగా ఒక ప్రశ్న? మీ వారికి మీ అందం పైనే అనుమానముటకదా! అంత అనుమానం వున్నవాడు అందవికారిని చేసుకుంటే ఏ గొడవా వుండేది కాదు! కాని అలా చేసుకోరు. చదవగానే సరికాదు. దానికి తగిన సంస్కారం




ఫిబ్రవరి 9న మృతిచెందిన సోవియెట్ యూనియన్ అధ్యక్షుడు, కమ్యూనిస్టు పార్టీ అధినేత యూరీ అంద్రొపోవ్

కూడా వుండాలి. మీ వాళ్ళకి- మీరు ఎవరితోను మాట్లాడటం, స్నేహం చేయటం ఇష్టం వుండదట కదా! అందుకే మీరు నాతో మాట్లాడలేదు.

ముందు మిమ్మల్ని తప్పుగా అర్థం చేసుకున్నాను. మా అక్క వ్రాసిన లెటర్‌తో మీ మంచితనాన్ని పొగడకుండా వుండలేక పోతున్నాను. మీరే కాదండీ, మీలా ఎంతమంది ఇలా కష్టాలు అనుభవిస్తున్నారో కదా! అందరిదీ ఒకే రకమయిన సమస్య కాదు. ఒక్కొక్క ఇంటిని ఒక్కొక్క రకమయిన సమస్య పట్టి పీడిస్తున్నది. అటువంటి వాళ్ళందరికి మంచిరోజులు రావాలని కోరుకుంటూ ముగిస్తున్నాను.

మీకు ఏమీకాని
మీ అభిమాని,
.... .....


మీరు ఏ సైకిలైనా ఎన్నుకోండి కాని
భారతదేశంలో అత్యధికంగా అమ్ముడయ్యే 12 వోల్ట్స్ లైట్ కొనండి



ORIENT/IJI/1081

Sankyo
అత్యధిక కాంతికి
మీ సైకిలుకు ఎక్కువ ఆధారపడ తగినది
మన్నిక అయిన శాంక్యో డైనమో లైట్
12 వోల్ట్సు/6 వాట్ & 6 వోల్ట్సు/3 వాట్
డబుల్ బల్బ్ & సింగిల్ బల్బ్
వివిధ మోడల్స్‌లో లభించును.

IJI INDO-JAPANESE
INDUSTRIES LTD.,

CALCUTTA-14